"మధురమైన పిల్లలూ - స్మృతిలో ఉంటూ భోజనం తయారుచేసినట్లయితే, ఆ భోజనాన్ని తినేవారి మనస్సు శుద్ధంగా అయిపోతుంది, బ్రాహ్మణులైన మీ భోజనము చాలా శుద్ధంగా ఉండాలి"

ప్రశ్న:- సత్యయుగంలో మీ ద్వారం వద్దకు మృత్యువు ఎప్పటికీ రాదు - ఎందుకు?

జవాబు:- ఎందుకంటే సంగమంలో పిల్లలైన మీరు తండ్రి ద్వారా జీవిస్తూనే మరణించడాన్ని నేర్చుకున్నారు. ఎవరైతే ఇప్పుడు జీవిస్తూనే మరణిస్తారో వారి ద్వారం వద్దకు మృత్యువు ఎప్పటికీ రాలేదు. మీరు ఇక్కడకు మరణించడం ఎలాగో నేర్చుకునేందుకే వచ్చారు. సత్యయుగము అమరలోకము, అక్కడ మృత్యువు ఎవ్వరినీ కబళించదు. రావణరాజ్యం మృత్యులోకము, అందుకే ఇక్కడ అందరి అకాల మృత్యువు జరుగుతూ ఉంటుంది.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. బంధనముక్తులుగా అయ్యేందుకు లేక తమ ఉన్నతిని చేసుకునేందుకు బుద్ధిని జ్ఞానంతో సదా నిండుగా పెట్టుకోవాలి. మాస్టర్ జ్ఞానసాగరులుగా అయి, స్వదర్శన చక్రధారులుగా అయి స్మృతిలో కూర్చోవాలి.
2. నిద్రను జయించేవారిగా అయి స్మృతి మరియు సేవ యొక్క బలాన్ని జమా చేసుకోవాలి. సంపాదనలో ఎప్పుడూ బద్దకించకూడదు, కునికిపాట్లు పడకూడదు.

వరదానము:- విశ్వములో ఈశ్వరీయ పరివారపు స్నేహమనే బీజాన్ని నాటే ఈశ్వరీయ సేవాధారీ భవ

విశ్వ సేవాధారీ పిల్లలైన మీరు విశ్వములో ఈశ్వరీయ పరివారపు స్నేహమనే బీజాన్ని నాటుతున్నారు. ఎవరైనా నాస్తికులైనా లేక ఆస్తికులైనా... అందరికీ అలౌకిక మరియు ఈశ్వరీయ స్నేహపు, నిస్వార్థ స్నేహపు అనుభూతిని కలిగించడమే బీజాన్ని నాటడము. ఈ బీజము సహయోగిగా అయ్యే వృక్షానికి స్వతహాగానే జన్మనిస్తుంది మరియు సమయానికి సహజయోగిగా అయ్యే ఫలాలు కనిపిస్తాయి. కాకపోతే కేవలం కొన్ని ఫలాలు త్వరగా వెలువడతాయి మరియు కొన్ని ఫలాలు సమయానికి వెలువడుతాయి.

స్లోగన్:- భాగ్యవిధాత తండ్రిని తెలుసుకోవటము, గుర్తించటము మరియు వారికి డైరెక్ట్ పిల్లలుగా అవ్వటము - ఇది అన్నింటికన్నా గొప్ప భాగ్యము.

"మధురమైన పిల్లలూ - తండ్రి సర్వ సంబంధాలలోని ప్రేమ యొక్క సాక్కిరిన్, ఈ ఒక్క మధురమైన ప్రియుడిని స్మృతి చేసినట్లయితే బుద్ధి అన్ని వైపుల నుండి తొలగిపోతుంది"

ప్రశ్న:- కర్మాతీతులుగా అయ్యేందుకు సహజమైన పురుషార్థం లేక యుక్తి ఏమిటి?

జవాబు:- పరస్పరం సోదర దృష్టిని పక్కా చేసుకునే పురుషార్థం చేయండి. బుద్ధి ద్వారా ఒక్క తండ్రిని తప్ప మిగిలినవాటన్నింటినీ మర్చిపోండి. ఏ దేహధారుల సంబంధము గుర్తుకు రాకూడదు, అప్పుడే కర్మాతీతులుగా అవుతారు. పరస్పరం ఆత్మలుగా, సోదరులుగా భావించడమే పురుషార్థపు గమ్యము. పరస్పరం సోదరులుగా భావించడం ద్వారా దేహ దృష్టి, వికారీ ఆలోచనలు సమాప్తమైపోతాయి.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సత్యయుగంలో ఫస్ట్ క్లాసయిన, సుందరమైన శరీరాన్ని పొందడానికి ఇప్పుడు ఆత్మను పావనంగా తయారుచేసుకోవాలి, తుప్పును వదిలించుకోవాలి. కృత్రిమమైన ఫ్యాషన్లు చేయకూడదు.
2. సదా పవిత్రులుగా అయ్యేందుకు ఒక్క తండ్రి తప్ప ఇంకెవ్వరూ గుర్తుకురానట్లుగా అభ్యాసము చేయాలి. ఈ దేహాన్ని కూడా మర్చిపోవాలి. పరస్పరం సోదర దృష్టి సహజముగా పక్కాగా ఉండాలి.

వరదానము:- శుభ భావన, శుభ కామనల సహయోగముతో ఆత్మలను పరివర్తన చేసే సఫలతా సంపన్న భవ

ఎప్పుడైనా ఏ కార్యములోనైనా సర్వ బ్రాహ్మణ పిల్లలు సంగఠిత రూపములో తమ మనస్సు యొక్క శుభ భావనలు మరియు శుభ కామనల సహయోగాన్ని ఇచ్చినట్లయితే, ఆ సహయోగము ద్వారా వాయుమండలము యొక్క కోట తయారవుతుంది, అది ఆత్మలను పరివర్తన చేస్తుంది. ఏ విధంగా చేతి యొక్క అయిదు వేళ్ళ సహయోగముతో ఎంత పెద్ద కార్యమైనా సహజమైపోతుందో, అలా బ్రాహ్మణ పిల్లల ప్రతి ఒక్కరి సహయోగము సేవలను సఫలతా సంపన్నంగా చేస్తుంది. సహయోగానికి రిజల్టు సఫలత.

స్లోగన్:- అడుగు-అడుగులోనూ పదమాల సంపాదనను జమ చేసుకునేవారే అందరికంటే పెద్ద ధనవంతులు.

"మధురమైన పిల్లలూ - స్మృతితో స్మృతి లభిస్తుంది, ఏ పిల్లలైతే ప్రేమగా తండ్రిని స్మృతి చేస్తారో వారి ఆకర్షణ తండ్రికి కూడా కలుగుతుంది"

ప్రశ్న:- మీ పరిపక్వ అవస్థ యొక్క గుర్తులు ఏమిటి? ఆ అవస్థను పొందడానికి పురుషార్థాన్ని వినిపించండి?

జవాబు:- ఎప్పుడైతే పిల్లలైన మీ పరిపక్వ అవస్థ తయారవుతుందో, అప్పుడు కర్మేంద్రియాలన్నీ శీతలమైపోతాయి. కర్మేంద్రియాల ద్వారా ఎటువంటి తప్పుడు కర్మలు జరగవు. అవస్థ అచలంగా-స్థిరంగా అవుతుంది. ఈ సమయం యొక్క స్థిరమైన అవస్థ ద్వారానే 21 జన్మల వరకు కర్మేంద్రియాలు వశమవుతాయి. ఈ అవస్థను పొందేందుకు స్వయంపై చెకింగ్ పెట్టుకోండి, నోట్ చేసుకోవడం ద్వారా అప్రమత్తంగా ఉంటారు. యోగబలం ద్వారానే కర్మేంద్రియాలను వశం చేసుకోవాలి. యోగమే మీ అవస్థను పరిపక్వంగా చేస్తుంది.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. యోగబలంతో కర్మేంద్రియజీతులుగా అయి సంపూర్ణ పవిత్రంగా అవ్వాలి. ఈ అవస్థను పొందడానికి మిమ్మల్ని మీరు చెక్ చేసుకుంటూ ఉండాలి.
2. సదా బుద్ధిలో గుర్తుంచుకోవాలి - మనమే బ్రాహ్మణుల నుండి దేవతలుగా అయ్యాము, ఇప్పుడు మళ్ళీ దేవతలుగా అయ్యేందుకు వచ్చాము, అందుకే చాలా జాగ్రత్తగా పాప-పుణ్యాలను అర్థం చేసుకొని ఇచ్చి-పుచ్చుకోవడాలను చేయాలి.

వరదానము:- సర్వ సత్తాలను సహయోగిగా చేసుకొని ప్రత్యక్షత అనే పరదాను తెరిచే సత్యమైన సేవాధారీ భవ

ఎప్పుడైతే అన్ని సత్తాల వారూ కలిసి - శ్రేష్ఠ సత్తా, ఈశ్వరీయ సత్తా, ఆధ్యాత్మిక సత్తా అంటే ఈ ఒక్క పరమాత్మ సత్తాయే అని అంటారో, అప్పుడే ప్రత్యక్షత యొక్క పరదా తెరుచుకుంటుంది. అందరూ ఒకే స్టేజ్‌పై కలిసి ఈ విధంగా స్నేహ మిలనాన్ని జరుపుకోవాలి. దీని కోసం అందరినీ స్నేహమనే సూత్రంలో బంధించి సమీపంగా తీసుకురండి, సహయోగులుగా చెయ్యండి. ఈ స్నేహమే అయిస్కాంతంగా అవుతుంది, అందరూ ఒక్కసారిగా సంగఠిత రూపంలో తండ్రి యొక్క స్టేజ్ పైకి చేరుకుంటారు. కావున ఇప్పుడు అంతిమ ప్రత్యక్షత యొక్క హీరో పాత్రలో నిమిత్తంగా అయ్యే సేవను చెయ్యండి, అప్పుడే సత్యమైన సేవాధారి అని అంటారు.

స్లోగన్:- సేవ ద్వారా సర్వుల ఆశీర్వాదాలను ప్రాప్తి చేసుకోవటము - ఇది ముందుకు వెళ్ళేందుకు లిఫ్ట్.

"మధురమైన పిల్లలూ - మనల్ని చదివించేవారు స్వయంగా శాంతిసాగరుడు, సుఖసాగరుడైన తండ్రి అని మీకు మొట్టమొదటగా నిశ్చయం ఉండాలి, మనుష్యులెవ్వరూ ఎవ్వరికీ సుఖశాంతులను ఇవ్వలేరు"

ప్రశ్న:- అన్నింటికన్నా ఉన్నతమైన గమ్యము ఏమిటి? ఆ గమ్యానికి చేరుకునేందుకు పురుషార్థము ఏమిటి?

జవాబు:- ఒక్క బాబా స్మృతి స్థిరమైపోవాలి, బుద్ధి ఇంకెటువైపుకూ వెళ్ళకూడదు, ఇది ఉన్నతమైన గమ్యము. దీని కొరకు ఆత్మాభిమానులుగా అయ్యే పురుషార్థం చెయ్యాల్సి ఉంటుంది. ఎప్పుడైతే మీరు ఆత్మాభిమానులుగా అవుతారో, అప్పుడు వికారీ ఆలోచనలన్నీ అంతమైపోతాయి. బుద్ధి భ్రమించటము ఆగిపోతుంది. దేహము వైపుకు అసలు దృష్టి వెళ్ళకూడదు, ఇదే గమ్యము, దీని కొరకు ఆత్మాభిమానీ భవ.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞానంతో తమ దృష్టిని పరివర్తన చేసుకోవాలి. ఆత్మాభిమానులుగా అయ్యి వికారి ఆలోచనలను సమాప్తం చేయాలి. ఎటువంటి వికారాల దుర్వాసన ఉండకూడదు, దేహం వైపుకు అస్సలు దృష్టి వెళ్ళకూడదు.
2. అనంతమైన తండ్రే మనల్ని చదివిస్తున్నారు అన్న నిశ్చయము పక్కాగా ఉన్నట్లయితే స్మృతి స్థిరంగా ఉంటుంది. మాయ, నిశ్చయం నుండి కొంచెం కూడా కదిలించకూడదు, దీని పట్ల ధ్యాస ఉండాలి.

వరదానము:- సేవా భావముతో సేవ చేస్తూ ముందుకు వెళ్ళే మరియు ముందుకు తీసుకువెళ్ళే నిర్విఘ్న సేవాధారీ భవ

సేవాభావము సఫలతను ప్రాప్తింపజేయిస్తుంది, సేవలో ఒకవేళ అహం భావము వచ్చినట్లయితే దానిని సేవా భావము అని అనరు. ఏ సేవలోనైనా ఒకవేళ అహం భావము కలిసినట్లయితే కష్టము కూడా ఎక్కువగా ఉంటుంది, సమయం కూడా ఎక్కువ పడుతుంది మరియు స్వయం యొక్క సంతుష్టత కూడా ఉండదు. సేవా భావము కల పిల్లలు స్వయం కూడా ముందుకు వెళ్తారు మరియు ఇతరులను కూడా ముందుకు తీసుకువెళ్తారు. వారు సదా ఎగిరే కళను అనుభవము చేస్తారు. వారి ఉల్లాస-ఉత్సాహాలు స్వయాన్ని నిర్విఘ్నంగా చేస్తుంది మరియు ఇతరుల కళ్యాణము చేస్తుంది.

స్లోగన్:- ఎవరైతే చాలా సూక్ష్మమైన మరియు ఆకర్షణ కలిగించే దారాల నుండి కూడా ముక్తులుగా ఉంటారో, వారే జ్ఞానీ ఆత్మలు.

"మధురమైన పిల్లలూ - ముళ్ళను పుష్పాలుగా చేసేందుకు తండ్రి వచ్చారు, అన్నింటికన్నా పెద్ద ముల్లు దేహాభిమానము, దీని వలనే అన్ని వికారాలూ వస్తాయి, అందుకే దేహీ-అభిమానులుగా అవ్వండి"

ప్రశ్న:- భక్తులు బాబా యొక్క ఏ కర్తవ్యాన్ని అర్థం చేసుకోని కారణంగా సర్వవ్యాపి అని అనేసారు?

జవాబు:- బాబా బహురూపి, ఎక్కడ అవసరం ఉంటే అక్కడ క్షణములో ఏ పిల్లలలోకైనా ప్రవేశించి ఎదురుగా ఉన్న ఆత్మ యొక్క కళ్యాణాన్ని చేస్తారు. భక్తులకు సాక్షాత్కారం చేయిస్తారు. వారు సర్వవ్యాపి కారు కానీ చాలా వేగవంతమైన రాకెట్. బాబాకు రావడానికి-వెళ్ళడానికి సమయం పట్టదు. ఈ విషయాన్ని అర్థం చేసుకోని కారణంగా భక్తులు సర్వవ్యాపి అని అనేస్తారు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. యోగ్యులుగా మరియు వివేకవంతులుగా అయ్యేందుకు పవిత్రముగా అవ్వాలి. మొత్తం ప్రపంచమంతటినీ నరకం నుండి స్వర్గంగా తయారుచేసేందుకు తండ్రితో కలిసి సేవ చేయాలి. ఈశ్వరీయ సేవాధారులుగా అవ్వాలి.
2. కలియుగ ప్రపంచపు ఆచార-వ్యవహారాలను, లోక మర్యాదలను, కుల-మర్యాదలను వదిలి సత్యమైన మర్యాదలను పాలన చేయాలి. దైవీ గుణ సంపన్నులుగా అయి దైవీ సాంప్రదాయ స్థాపనను చేయాలి.

వరదానము:- అపవిత్రత యొక్క అంశమైన - సోమరితనము మరియు నిర్లక్ష్యాన్ని త్యాగము చేసే సంపూర్ణ నిర్వికారీ భవ

దినచర్యలోని ఏ కర్మలోనైనా కిందా-మీదా అవ్వటము, సోమరితనములోకి రావటము లేక నిర్లక్ష్యులుగా అవ్వటం - ఇది వికారాల అంశము, పూజ్యనీయులుగా అవ్వడంపైన దీని ప్రభావం పడుతుంది. ఒకవేళ మీరు అమృతవేళలో స్వయాన్ని జాగృత స్థితిలో అనుభవం చేయకపోతే, తప్పదు అన్నట్లుగా లేక సోమరితనంతో కూర్చున్నట్లయితే పూజారులు కూడా తప్పదు అన్నట్లుగా లేక సోమరితనంతో పూజ చేస్తారు. కావున సోమరితనాన్ని లేక నిర్లక్ష్యాన్ని కూడా త్యాగం చేయండి, అప్పుడు సంపూర్ణ నిర్వికారులుగా అవ్వగలుగుతారు.

స్లోగన్:- సేవ చెయ్యండి కానీ వ్యర్థమైన ఖర్చును చెయ్యకండి.

"మధురమైన పిల్లలూ - మీరందరూ పరస్పరం ఆత్మిక సోదరులు, మీకు ఆత్మిక ప్రేమ ఉండాలి, ఆత్మకు ఆత్మతో ప్రేమ ఉండాలి, శరీరముతో కాదు"

ప్రశ్న:- బాబా మన ఇంటికి సంబంధించిన ఏ అద్భుతమైన విషయాన్ని వినిపించారు?

జవాబు:- ఏ ఆత్మలైతే నా ఇంటికి వస్తాయో, అవి తమ-తమ సెక్షన్‌లో తమ నంబరు వద్ద ఫిక్స్ అవుతాయి. అవి ఎప్పుడూ కదలవు-ఊగవు. అక్కడ అన్ని ధర్మాల ఆత్మలు నాకు సమీపంగా ఉంటాయి. అక్కడి నుండి నంబరువారుగా, తమ-తమ సమయానుసారంగా పాత్రను అభినయించేందుకు వస్తాయి. ఈ అద్భుతమైన జ్ఞానము ఈ సమయంలో మాత్రమే, కల్పములో ఒక్కసారే మీకు లభిస్తుంది. వేరే ఎవ్వరూ ఈ జ్ఞానాన్ని ఇవ్వలేరు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. స్మృతి సదా సహజముగా నిలిచి ఉండేందుకు నడుస్తూ-తిరుగుతూ ఈ విధంగా చింతన చేయాలి - నేను ఒక ఆత్మను, పరంధామ నివాసి ఆత్మను, ఇక్కడకు పాత్రను అభినయించేందుకు వచ్చాను. తండ్రి కూడా పరంధామంలో ఉంటారు. వారు బ్రహ్మా తనువులోకి వచ్చారు.
2. ఏ విధంగా ఆత్మిక తండ్రితో ఆత్మకు ప్రేమ ఉందో, అదే విధంగా పరస్పరంలో కూడా ఆత్మిక ప్రేమతో ఉండాలి. ఆత్మకు ఆత్మతో ప్రేమ ఉండాలి, శరీరంతో కాదు. ఆత్మాభిమానులుగా అయ్యే అభ్యాసాన్ని పూర్తిగా చేయాలి.

వరదానము:- హద్దు కోరికల నుండి ముక్తులుగా ఉంటూ సర్వ ప్రశ్నల నుండి అతీతంగా ఉండే సదా ప్రసన్నచిత్త భవ

ఏ పిల్లలైతే హద్దు కోరికల నుండి ముక్తులుగా ఉంటారో, వారి ముఖముపై ప్రసన్నతా మెరుపు కనిపిస్తుంది. ప్రసన్నచిత్తులు ఏ విషయములోనూ ప్రశ్నచిత్తులుగా అవ్వరు. వారు సదా నిస్వార్థంగా మరియు సదా అందరినీ నిర్దోషులుగా అనుభవము చేస్తారు, ఇంకెవరిపైనా దోషం మోపరు. ఎటువంటి పరిస్థితి వచ్చినా కానీ, లెక్కాచారాన్ని సమాప్తము చేసే ఏ ఆత్మ అయినా ఎదుర్కునేందుకు వస్తున్నా కానీ, శారీరిక కర్మభోగము ఎదుర్కునేందుకు వస్తున్నా కానీ సంతుష్టత కారణంగా వారు సదా ప్రసన్నచిత్తులుగా ఉంటారు.

స్లోగన్:- వ్యర్థము యొక్క చెకింగ్‌ను అటెన్షన్‌తో చెయ్యండి, సోమరితనంతో కాదు.

02-06-24 ప్రాతఃముర‌ళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-18-01-2000 మధువనం

"బ్రహ్మాబాబా సమానంగా త్యాగము, తపస్య మరియు సేవ యొక్క వైబ్రేషన్లను విశ్వములో వ్యాపింపజెయ్యండి"

- ఈరోజు సమర్థులైన బాప్‌దాదా తమ సమర్థులైన పిల్లలను చూస్తున్నారు. నేటి ఈరోజు స్మృతి దివసము నుండి సమర్థ దివసముగా అయిన రోజు. నేటి ఈరోజు పిల్లలకు సర్వ శక్తులను విల్లుగా ఇచ్చిన రోజు.
- అందరికన్నా నంబరువన్ త్యాగానికి ఉదాహరణగా బ్రహ్మాబాబా అయ్యారు. అన్నీ లభిస్తున్నప్పటికీ త్యాగము చెయ్యటాన్నే త్యాగము అని అంటారు. బ్రహ్మాబాబా చేసిన తపస్యకు ఫలం పిల్లలైన మీకు లభిస్తూ ఉంది. తపస్య యొక్క ప్రభావము ఈ మధుబన్ భూమిలో ఇమిడి ఉంది. మధుబన్ తపస్వీ భూమిలోకి ఎవరు వచ్చినా, వారు బ్రాహ్మణ పిల్లలైనా కానీ, ఇక్కడి వాయుమండలము, ఇక్కడి వైబ్రేషన్లు వారిని సహజయోగిగా చేస్తున్నట్లుగా అనుభవము చేస్తారు.
- దానితో పాటు సేవ యొక్క విధిలో కూడా రకరకాల సేవలను పిల్లల ద్వారా ప్రత్యక్షంగా చేయించి చూపించారు. ఆ విధులనే ఇప్పుడు విస్తారములోకి తీసుకొస్తున్నారు. బ్రహ్మాబాబా యొక్క త్యాగము, తపస్య మరియు సేవ యొక్క ఫలము పిల్లలైన మీ అందరికీ లభిస్తుంది. ఇలాగే పిల్లలు ప్రతి ఒక్కరూ తమ త్యాగము, తపస్య మరియు సేవ యొక్క వైబ్రేషన్లను విశ్వంలో వ్యాపింపజెయ్యండి.
- సైలెన్స్ బలం యొక్క వైబ్రేషన్‌ను తీవ్రగతితో వ్యాపింపజేసేందుకు సాధనం – మనస్సు–బుద్ధి యొక్క ఏకాగ్రత. ఈ ఏకాగ్రతా అభ్యాసము పెరగాలి. ఇప్పుడు మా సోదరీ–సోదరుల దుఃఖపు ఘటనలు పరివర్తన అవ్వాలని పిల్లలందరికీ ఈ ఒక్క దృఢ సంకల్పమే ఉండాలి.

వరదానము:- శ్వాస శ్వాసలోనూ స్మృతి మరియు సేవ యొక్క బ్యాలెన్సు ద్వారా బ్లెస్సింగ్స్ (ఆశీర్వాదాలను) ప్రాప్తి చేసుకునే సదా ప్రసన్నచిత్త భవ

ఏ విధంగా స్మృతి యొక్క లింక్ సదా జోడించబడి ఉండాలని అటెన్షన్ పెడతారో, అదే విధంగా సేవలో కూడా సదా లింక్ జోడించబడి ఉండాలి. శ్వాస శ్వాసలో స్మృతి మరియు శ్వాస శ్వాసలో సేవ ఉండాలి – దీనినే బ్యాలెన్స్ అని అంటారు, ఈ బ్యాలెన్స్ ద్వారా సదా ఆశీర్వాదాలను అనుభవం చేస్తూ ఉంటారు మరియు ఆశీర్వాదాలతో పాలింపబడుతున్నాము అన్న మాటనే మనసు నుండి వెలువడుతుంది. కష్టము నుండి, యుద్ధము నుండి విముక్తులవుతారు. ఏమిటి, ఎందుకు, ఎలా అన్న అన్ని ప్రశ్నల నుండి ముక్తులుగా అయి సదా ప్రసన్నచిత్తులుగా ఉంటారు. అంతేకాక సఫలత జన్మ సిద్ధ అధికార రూపములో అనుభవమవుతుంది.

స్లోగన్:- తండ్రి నుండి బహుమతిని తీసుకోవాలంటే స్వయము నుండి మరియు సహచరుల నుండి నిర్విఘ్నంగా ఉండే సర్టిఫికేట్ మీతో పాటు ఉండాలి.